తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

29 నవంబర్2024

సంపుటి : 02

సంచిక : 164

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ఇకపై 100 మార్కులకు ఎగ్జామ్స్

- తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు అలర్ట్
- ఇంటర్నల్ మార్కుల విధానం పూర్తిగా రద్దు
- మార్కుల విధానంలో భారీ మార్పులు
- 2024-25 విద్యా సంవత్సరం నుంచే అమలు
- ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ విద్యాశాఖ

**హైదరాబాద్, తరంగాలు:**

రాష్ట్రంలోని పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు జరిగాయి. ఇకపై పదో తరగతి పరీక్షలను 100 మార్కులకే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది.

-మిగతా 2 లో





## విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలి

ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

- తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి
- శుభ్రమైన వాతావరణంలో పౌష్టిక ఆహారం అందించాలి..
- జిల్లాల కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం....
- వసతి గృహాల్లో జరుగుతున్న ఘటనలపై సీఎం రేవంత్ ఆగ్రహం...
- బాధ్యులైన వారిపై వేటు వేయాలని ఆదేశం..
- పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, తరంగాలు:**

విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు.

-మిగతా 2 లో



## పార్టీ మార్పుపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం

- తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- కేఏ పాల్ పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్,**

పార్టీలు మారిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ నిర్ణయాల్లో జోక్యం చేసుకోకుండా, తీర్మానాల్లో ఓటు వేయకుండా ఆదేశించాలని తన పిటిషన్ లో పాల్ కోరారు. ప్రజలు ఎన్నుకున్న

-మిగతా 2 లో



## మేడారం అభివృద్ధికి ప్రభుత్వం ఫోకస్

- ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- గద్దెల ప్రాంగణం విస్తరణకు చర్యలు
- రహదారుల అభివృద్ధికి ప్రణాళిక
- రూ.17.50 కోట్లు కేటాయింపుకు అడుగులు
- గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు సుముఖత
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

**హైదరాబాద్, తరంగాలు:**

మేడారం.. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన వన దేవతల క్షేత్రం. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో వనం కిక్కిరిసిపోతుంది. ఇటీవల నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి

-మిగతా 2 లో



## ప్రధాని మోడీ హత్యకు ప్లాన్ అంటూ ఫోన్ కాల్

- అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం

**న్యూఢిల్లీ,తరంగాలు:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి. ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు.

-మిగతా 2 లో

## రుణమాఫీ పేరుతో పంగనామాలు




- రైతు భరోసాకు ఎగనామం
- పంటల కొనుగోళ్లకు శఠగోపం
- ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగవేత
- దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించన ప్రభుత్వం
- రామన్నపేటను రావణకాష్టం చేసింది
- లగచర్ల రైతులను జైలుపాలు చేసింది
- రైతులకు కాంగ్రెస్ ఏమీ చేసిందని రైతు పండుగ?
- అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?
- కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్,తరంగాలు:**

రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబోమంటుంటే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేందుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్‌నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లేదు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి అంశాలపై తరచూ

-మిగతా 2 లో



## తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

- రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్షాలు..!
- పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు

**హైదరాబాద్,**

తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నేటినుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతుంది.

-మిగతా 2 లో

## వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం



**ముంబై, తరంగాలు:**

కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ప్రియాంక తన తల్లి, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, సోదరుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష

-మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# విద్యార్థులకు కన్నబిడ్డల చూడాలి

(మొదటి తరువాయి)

వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# మేడారం అభివృద్ధికి ప్రభుత్వం ఫోకస్

(మొదటి తరువాయి)

వస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపొందిచనుంది. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించింది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు.తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు.సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.అమ్మవార్ల గద్దెల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత.. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి, ప్రశాంత దర్శనం రెండో ప్రాధాన్యతగా పనులు చేపట్టనున్నారు.దాదాపు ఎకరం స్థలంలో దేవతల గద్దెలు, ప్రాంగణం ఉంది. దీంతో భక్తుల దర్శనానికి గంటలకొద్దీ సమయం పడుతోంది. రాబోయే రోజుల్లో అన్నిరకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. అయితే.. హడావుడిగా కాకుండా ప్రణాళికబద్ధంగా నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధమవుతోంది. .మేడారం అభివృద్ధిపై మంత్రి సీతక్క స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటీవల అధికారులతో సమీక్షించారు. గద్దెల ప్రాంగణం, మేడారం రోడ్ల విస్తరణకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. దేవతల దర్శనం, సౌకర్యాల కల్పనతో మేడారానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రైవేటు ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపారు. వాటికి అనుమతి రాగానే మాస్టర్ ప్లాన్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు.

# తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

(మొదటి తరువాయి)

గడిచిన 6 గంటల్లో గంటకు 2 కిమీ వేగంతో కదులుతుందని ఐఎండీ తెలిపింది. చెన్నైకి 480 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది.రాగల 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర-వాయువ్య దిశగా పయనమవుతుందని అంచనా వేసింది.ఉదయంలోపు తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. శనివారం (నవంబర్ 30వ తేదీ) ఉదయం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్ లో పేర్కొంది. ఈ ప్రభావంతో 3 రోజులు ఏపీలోని దక్షిణకోస్తాలో అక్కడక్కడ భారీ వర్షాలు,రాయలసీమలో శుక్ర,శనివారాల్లోఅక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి-మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.శనివారం దక్షిణకోస్తా,రాయలసీమలో కొన్నిచోట్ల భారీ-అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. తుఫాన్ ప్రభావంతో రేపట్నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక నవంబర్ 30వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 1వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.డిసెంబర్ 2వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జగనాం, సిద్ధిపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. మళ్లీ డిసెంబర్ 3,4 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాలు విడుదల

**-మొదటి స్థానంలో నిలిచిన రోహిత్ ధోండ్గే**

**-వరుసగా రెండు, మూడు స్థానాల్లో హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్**




న్యూఢిల్లీ,
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ 2024 రాసిన అబ్యర్థుల మార్కులను గురువారం విడుదల చేసింది. యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (మెయిన్) ఎగ్జామినేషన్, 2024కు హాజరైన అభ్యర్థులు యూపీఎస్సీ అధికారిక వెబ్సైట్ ద్వారా తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ ఫలితాలు 2024 నవంబర్ 23న విడుదలయ్యాయి. మొత్తం 206 మంది అభ్యర్థుల నియామకానికి సిఫార్సు చేయగా, వారిలో 92 సివిల్ ఇంజనీరింగ్, 18 మెకానికల్ ఇంజనీరింగ్, 26 ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, 70 మంది ఇ అండ్ టి ఇంజనీరింగ్ అభ్యర్థులు ఉన్నారు. ఎంపికైన వారిలో జనరల్ కేటగిరీలో అత్యధికంగా 71 మంది, ఓబీసీల్లో 59 మంది, ఎస్సీల్లో 34 మంది, ఈడబ్ల్యూఎస్ లో 22 మంది, ఎస్టీల్లో 20 మంది ఉన్నారు. కాగా యూపీఎస్సీ ఈఎస్ఈ 2024 మెయిన్ లో ఉత్తీర్ణత సాధించిన వారిలో రోహిత్ ధోండ్గే మొదటి స్థానంలో నిలవగా, హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ పరీక్ష జూన్ 2024లో జరిగింది, ఇంటర్వ్యూ లేదా పర్సనాలిటీ టెస్ట్ అక్టోబర్ 7, 8, 9, 10, 14, 15, 16, 17, 18, 21, 22, 23, 24, 25, నవంబర్ 4, 5, 6 తేదీల్లో జరిగింది. ఉదయం 9 గంటల నుంచి మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండో షిఫ్టు చొప్పున రెండు షిఫ్టుల్లో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ రిక్రూట్ మెంట్ డ్రైవ్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న సంస్థలో 251 ఖాళీలను భర్తీ చేయనుంది.

# ఇకపై 100 మార్కులకు ఎగ్జామ్స్

(మొదటి తరువాయి)

ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

(మొదటి తరువాయి)

# పార్టీ మార్పుపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేలు పార్టీలు మారితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోతే పార్టీలు మారడం సహజమైపోతుందని తెలిపారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... పిటిషన్ ను కొట్టివేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఉందని హైకోర్టు తెలిపింది. ఈ అంశంపై తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఇటీవల వెలువరించిన తీర్పులో పేర్కొన్నామని చెప్పింది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే సదరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించలేమని స్పష్టం చేసింది.

# ప్రధాని మోడీ హత్యకు ప్లాన్ అంటూ ఫోన్ కాల్

(మొదటి తరువాయి)

దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.

# రుణమాఫీ పేరుతో పంగనామాలు

(మొదటి తరువాయి)

లో ట్వీట్లు పెట్టే కేటీఆర్.. తాజాగా మరోసారి అదే చేశారు. ఓ భారీ ట్వీట్ పెట్టారు.. అందులో.. "సిగ్గు లేదా జీడిగింజా అంటే - నల్లగున్నా నాకేం సిగ్గు అన్నదంట! రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి, లగచర్ల రైతులను జైలుపాలు చేసి, అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రైతు పండుగలా ? పండుగలు మీకు, పస్తులు రైతులకు, చెప్పింది బారానా, చేసింది చారానా, కల్లాల్లో ధాన్యం పోసి, కల్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు. నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో, అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు" అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

# వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం

(మొదటి తరువాయి)

నేత రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. పోడియం వద్దకు వెళ్లిన ప్రియాంక.. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక.. చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌తోపాటు.. ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు.

# నేడు దీక్షా దివస్..

**-తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు**

**-అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు**

హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించే కార్యక్రమం ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, దీక్ష దివస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఇంచార్జి పొన్నాల లక్ష్మయ్య, సికింద్రాబాద్, అంబర్ పేట, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీమంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, నాంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాల ఇంచార్జిలు ఆనంద్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణా ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పిందని చెప్పారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ప్రజా పాలన సంబరాలే కాదు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు**



**జఫర్గడ్ నవంబర్ 28(తరంగాలు):** ప్రజా పాలన సంబరాలు చేసుకోవడమే కాదు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఎం గ్రామ కమిటీ సమావేశానికి గ్రామకమిటీ సభ్యులు వేల్పుల రవి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూగ్రామాలలోనెలకొన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సమరశీల భూ పోరాటాలు నడుపుతున్న పార్టీ సిపిఎం అని తెలిపారు లిజిల్లాలో మద్యం ఏరులై పారుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మామూళ్ల మత్తుల్లో ఉన్న జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులను మేల్కొల్పి బెల్టు షాపులను అరికట్టాలని జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని నడుపుతున్న పార్టీ సిపిఎం అని అన్నారు పది రోజులలో బెల్టు షాపులను అరికట్టకుంటే జిల్లా వ్యాప్తంగాసిపిఎం పార్టీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.డిసెంబరు 27 28 తేదీలలో స్టేషన్ ఘన పూర్ నియోజవర్గ కేంద్రంలో జరిగే సిపిఎం జిల్లా మహాసభల జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు లిఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య మండల కార్యదర్శి గుండెబోయిన రాజు మండల గ్రామ కమిటీ నాయకులు వడ్లకొండ సుధాకర్ ముక్కెర రాజు వడ్లకొండ రాజు వేల్పుల పెద్ద రాములు నక్క యాకయ్య చిలువేరు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

**-ఎమ్మెల్యే బిఎల్ఆర్**





**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 28(తరంగాలు):** మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బిఎల్ఆర్ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే కుల వివక్ష, అంటరానితనం పై పోరాడి బడుగు బలహీన వర్గాలకు హక్కులు సాధించి, మహిళల విద్యకు పునాది వేసిన గొప్ప సంఘసంస్కర్తగా నిలిచారని ప్రశంసించారు. జ్యోతిరావు పూలే కలలు కన్న సమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీతోపాటు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేపడుతూ బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే మహిళల విద్య, అభివృద్ధికి పూలే దంపతులు చేసిన కృషిని కొనియాడారు.జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొని మహాత్ముడి సేవలకు నివాళులు అర్పించారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించిన..

**-బీసీ జెఎసి**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్28(తరంగాలు):** మిర్యాలగూడ బీసీ భవన్లో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ, వర్ధంతి కార్యక్రమాలను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ బీసీ జెఎసి కన్వీనర్ మారం శ్రీనివాస్, కో-కన్వీనర్ దాసరాజు జయరాజు, బంటు సైదులు,కోల సైదులు మాట్లాడుతూ సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహాత్ముడని అలాగే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన సామాజిక దార్శనికుడు మరియు స్త్రీ స్వేచ్ఛ సాధకుడు సత్యశోధక్ సమ సమాజ స్థాపకుడని తెలియజేస్త. కారుచీకట్లో కాంతి పుంజం మహాత్మ జ్యోతిబా పూలే జననం మన భారతదేశానికే శుభకరమని తన జీవితంలో ఎన్నో అవమానాలను ఒడిదుడుకులను ఎదుర్కొని తను అనుకున్నది సాధించే వరకు తన ఉద్యమాన్ని కొనసాగించారని చివరకు 28 నవంబర్1890 వ,తేదీన చివరి శ్వాస విడిచారని కానీ బహుజనుల హృదయాల్లో ధ్రువతారగా ఎప్పటికీ నిలిచిపోతారని మహాత్మ జ్యోతిబాపూలే 134వ,వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిరసనగండ్ల ఈశ్వర చారి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,నల్ల మేకల వెంకయ్య,చెవుల వెంకటేశ్వర్లు,పసుపులేటి శ్రీనివాస్,దాస్యం యాదగిరి, హనుమాన్ నాయక్,పోగుల సందీప్,దానిస్,సైదులు,ఎస్కే సర్దార్,తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తిని సంతృప్తిని వ్యక్తం చేసిన..

**ఎంఈఓ బాలునాయక్**





**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 28(తరంగాలు):** మిర్యాలగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్, ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపేందర్, తావుర్యా గార్లతో కలిసి విద్యార్థులతో భోజనం చేసారు. భోజనం తిన్న అనంతరం, వారు విద్యార్థులకు ఉచిత రుచికరమైన భోజనం అందించడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సక్రమంగా రుచికరమైన భోజనం అందించాలని, ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం వారానికి మూడు రోజులు గుడ్లు, మూడు రోజులు రాగి జావాను తప్పకుండా అందించాలని పేర్కొన్నారు.మరికొన్ని సూచనలు కూడా ఇచ్చారు.మధ్యాహ్నం భోజనం వండే పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని వాడే పాత్రలు, తాజా కూరగాయలు, గుడ్లు శుభ్రంగా ఉండాలని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముంతాజ్ బేగం, సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బెబిరాణి, వెంకటరమణ రెడ్డి, వినోద, కాంతయ్య, పద్మావతి, కరుణాకర్, జానయ్య, లక్ష్మయ్య, స్వామి, జంగయ్య, మీనా, భవాని, సీమా, నస్రీన్, దనమ్మ, రేణుక, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రాథమికంగా విద్యార్థుల భోజన హక్కులు, ఆరోగ్యకరమైన ఆహారం పట్ల అవగాహన పెంచేందుకు మార్గదర్శకంగా నిలిచింది.

## ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి



**జఫర్గడ్నవంబర్ 28(తరంగాలు):** ధర్మపరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆ దిశగా అందరూ చేయి చేయి కలిపినప్పుడే సాధ్యం ధర్మ పరిరక్షణ అవుతుందని ధర్మ జాగరణ జిల్లా సంయోజక్ సత్యనారాయణ వివరించారు.సనాతన ధర్మ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హిందూ చైతన్య రథయాత్ర గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని జఫర్ గడ్ రామాలయంకు చేరుకుంది.ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అనంతరం సత్యనారాయణ మాట్లాడుచూ సనాతన ధర్మ పరిరక్షణలో ప్రతి వ్యక్తి నడుంకట్టినప్పుడే దేశంలో శాంతి-సౌభాగ్యం వెల్లివిరుస్తుందన్నారు.గతంలో ధర్మం నాలుగు పాదాల మీద నడించిందని పుస్తకంలో మనందరం చదువుకున్నామని, అలాంటి ధర్మం మళ్లీ నేటి సమాజంలో రావాలన్నారు.పురవీధుల గుండా నిర్వహించిన ఈ రథయాత్రకు విశేషమైన ఆదరణ లభించింది.ఈ కార్యక్రమంలో అంచూరి కమల,దాంశెట్టి శ్రావ్య, గందె సోమన్న,బోనగిరి శ్రవణ్ కుమార్ ,బెలిదె హరిశంకర్ , బజ్జూరి నాగమ్మ,అంచూరి ధనలక్ష్మీ,ఇమ్మడి భద్రయ్య, పాలకుర్తి సరోజన ,గందె సమత, ఇమ్మడి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం చాపల చెరువు దందా

**అధికారులకు ఫిర్యాదు చేసినా ఆగలేదు**





**మిర్యాలగూడ ఆర్సీ, అక్టోబర్ 28(తరంగాలు):** మిర్యాలగూడ రూరల్ ప్రాంతంలోని రుద్రారం గ్రామంలో, అధికారులకు పలు ఫిర్యాదులు చేసినప్పటికీ ఆగని చాపల చెరువు దందా 28-11-2024న మరొకసారి వెలుగులోకి వచ్చింది. మిర్యాలగూడ ఎఫ్సిఐ దగ్గర గ్రామస్తులు మూడవత్ జగన్ ఆధ్వర్యంలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న కోళ్ల వ్యర్థాలపై ఫోటోలు, వీడియోలు తీసి, అధికారులకు అందజేశారు.ఈ విషయంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ వెంటనే స్పందించి, రుద్రారం చెరువులో సమస్యల్ని పరిశీలించాలని, అక్కడ వున్న జంతువులకు, ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి హానులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వారు ఈ సమస్యకు సంబంధించిన చర్యలను తీసుకోవాలని న్యాయం కోరుతూ సంబంధిత అధికారులు వారికి తెలియజేశారు.

## విచ్చలవిడిగా బెల్టు షాపులు



**ఆలేరు ఆర్సీ,నవంబరు 28(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విచ్చల విడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 5 లేక 6 షాపులు నడుస్తున్నాయ్ . అడ్డగోలు రెట్లతో అమ్ముతున్నారు. ఎక్సిట్కస్ వాళ్లు పట్టించుకోరు .ఎవరు పట్టించుకోరు.మొత్తంగా వసూల్ రాజాలు తయారు అయ్యారు. యువత మాత్రం మత్తు పదార్థాలు మందులో మునిగి తెలుతున్నారు.వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. దీన్ని చూసి అందరు ఆలోచించాలి. ఏవ్వరికీ లాభమో ఏవ్వరికీ నష్టమో యువత ఆలోచించుకోవాలి.

## నిహారిక పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పండ్లు, పంపిణీ



**కేసముద్రం, నవంబర్ 28, (తరంగాలు)** కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన గంధసిరి యాకంబ్రం లావణ్య ల కూతురు పుట్టినరోజు సందర్భంగా అర్పణపల్లి గ్రామం లో ప్రభుత్వ పాఠశాలలో 90 మంది విద్యార్థులకు పౌష్టిక ఆహారమైన పండ్లు అందజేయడం జరిగింది.పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ ప్రపంచాన్ని మార్చగలిగే శక్తివంతమైన ఆయుధం విద్య మాత్రమే అని చెప్పారు. చదువు మన తలరాతను మారుస్తుంది ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఎదగాలని, ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రభుత్వ పాఠశాల స్కూల్ పిల్లలు ఉద్దేశించి సందేశానిచ్చారు ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం రమదేవి ఉపాధ్యా బృంద%శీ% నరసింహ రాజు శ్రీనివాస్ ప్రణయ్ సురేష్ విజేయ్ కుమార్ లింగాల రాజన్న బబ్బురు సతీష్ ,తదితరులు పాల్గొన్నారు

# సామాజిక మార్పుకు ఆధ్యుడు మహాత్మ జ్యోతిబాపూలే

-సిఐ ఎం,ఏ,షుకూర్

**వరంగల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28,(తరంగాలు)**
మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం దేశాయిపేట గ్రంథాలయం ముందు ఉన్న పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సామజిక వేత్త డా, పాలడుగుల సురేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఇంతేజర్ గంజ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎంఏ షుకూర్ విచ్చేసి పూలే విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పూర్వం రోజుల్లో సామాజిక స్పృహ లేనటువంటి సందర్భంలో మొట్టమొదటి సామాజికవేత్తలుగా మొదటి తరం సోషల్ రిఫార్మర్స్ గా సమాజ అభివృద్ధి కోసం విద్య అభివృద్ధికి అట్టడుగు వర్గాల చైతన్యానికి కృషి చేసిన గొప్ప మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు అటువంటి మహనీయులను రోజు తలుచుకొని వారి మార్గంలో



నడిచేందుకు ఇంకా వెనుకబాటులో ఉన్నటువంటి వర్గాలు విద్య అభివృద్ధి సామాజిక చైతన్యం సాధించి అభివృద్ధి వైపు ముందుకు సాగేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని వారిని స్ఫూర్తిగా తీసుకొని రాబోవు తరాలు చైతన్యంతో అభివృద్ధి చెందాలని అన్ని వర్గాల అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. సామాజిక వేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి అట్టడుగు దళిత పేద వర్గాల విద్య అభివృద్ధికి ఎంతగానో కృషిచేసిన మహాత్మా జ్యోతిబా మహాత్మా సావిత్రి పూలే ఆశయాలను సాధించేందుకు మనమందరం కంకణ బద్ధులం కావాలని వారు చేసినటువంటి కృషి మరువకుండా నేటితరం అభివృద్ధి చెందేందుకు ముఖ్యంగా మహిళలపై బాలికలపై జరుగుతున్నటువంటి దాడులు హింసకు వ్యతిరేకంగా పోరాటం చేసి వారి అభివృద్ధికి సహకరిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వడ్డేపెల్లి రాజు, జన్ను అనిల్, కుమార్ సేవ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి అయిత ఉషా భాస్కర్,స్థానిక డివిజన్ నాయకులు నట్టే నారాయణ, వనపర్తి శ్రీనివాస్, జన్ను అనిల్ హనుమకొండ రాజు, సోలా సంపత్,కుక్కల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సయ్యద్ ఇంతియాజ్ జన్మదిన వేడుకలు






**వరంగల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28,(తరంగాలు)**
వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల గ్రామంలో సుందరయ్య నగర్ 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ జన్మదిన వేడుకలు ఏనుమాముల, ఎన్టీఆర్ నగర్,బాలాజీ నగర్, కాల్ మార్క్స్ నగర్,వివిధ గ్రామాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య,మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ విచ్చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతలు జన్మదిన వేడుకల సందర్భంగా కేకులు కాకుండా సమాజ సేవలో యువతరం మారాలని దీనిలో నిదర్శనం అన్నదాన కార్యక్రమనని అన్నారు దాదాపు 300 మందికి అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పార్టీ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**జఫర్గఢ్ నవంబర్ 28(తరంగాలు):**
మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పెంతల రాధమ్మ,మినుకూరి అలియా దేవి మరణించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రివర్యులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ తాటికొండ రాజయ్య తిమ్మాపూర్ గ్రామానికి వెళ్ళి ఇరువురి పార్థివ దేహాలను సందర్శించి ,నివాళులు అర్పించి,వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, సోమిరెడ్డి, రాజకుమార్ అందుబాటులో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి హామీ పండ్ల తోటలు



**ఆలేరు ఆర్సీ,నవంబరు 28(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా సన్న చిన్న చిన్న కారు ఎస్సీ ఎస్టీ రైతులు ఉపాధి పొందటానికి పండ్ల తోటలా పెంపకం కలదు. ఈ పండ్ల తోటల పెంపకంలో భాగంగా డ్రాగన్ ఫ్రూట్ పండ్ల తోటలా పెంపకం కోసం అనువుగా ఉన్న రైతుల భూములను పరిశీలించి అందుకు అనుకూలంగా ఉన్న భూమిలో పండ్ల తోటల పెంపకం కోసం పరిశీలించి మొక్కలు నాటాడానికీ మార్కింగ్ ఇస్తున్న టీఏ, ఏఫ్ఏ. ఈ సందర్భంగా ఏపీఓ రమేష్ ఆకస్మికంగా గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పండ్ల తోట పెంపకం రైతుతో పాటు ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్, టీఏ జె యాది రెడ్డి, ఏఫ్ఏ యాదమ్మ ,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## రైతు పండగను విజయవంతం చేయండి..

-వెన్నపూసల సీతారాములు
చైర్మన్ - వ్యవసాయ మార్కెట్ కమిటీ



**పాలేరు ఆర్సీ. 28నవంబర్(తరంగాలు)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా సందర్భంగా ఈ నెల 30 న మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపుర్ లో నిర్వహించే రైతు పండుగా ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు.. కావున రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపునిచ్చారు.

## జర్నలిస్ట్ నరేందర్ కి 5000 రూ.ఆర్థిక సహాయం అందజేసిన టి జేయు జిల్లా కమిటీ

-టీజేయూ జిల్లా అధ్యక్షుడు షానూర్ ఆధ్వర్యంలో అందచేత



**ఆలేరు ఆర్సీ, నవంబరు28(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కోశాధికారి నీలం నరేందర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకొని గురువారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మరియు జిల్లా కమిటీ సభ్యులు కలిసి వారి ఇంటికి వెళ్లి పరమార్శించి, మనోధైర్యాన్ని కల్పిస్తూ రూ. 5000/- ఆర్థిక సహాయం వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన టి జె యు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కంది చంద్ర కళ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, రవ్వ శివ,జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అజీజ్ , విజయ్ పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన డి.ఎస్.పి తిరుపతిరావు





**కేసముద్రం, నవంబర్ 28, (తరంగాలు)**
కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను గురువారం మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి యార్డును సందర్శించారు. వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్లు గణనీయంగా వస్తున్నందున మార్కెట్ నిర్వహణ సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్లో శాంతిభద్రతల నిర్వహణ పట్ల స్థానిక పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు,సిఐ సర్వయ్య,ఎస్సై మురళీధర్ రాజ్,మార్కెట్ డైరెక్టర్ చిగురాల వసంతరావు,దనసరి సొసైటీ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దామరచర్ల గురుకులం ఆకస్మిక తనిఖీ..

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆగ్రహం



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 28(తరంగాలు):**
దామరచర్లలోని గురుకుల పాఠశాలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో కిచెన్ నిర్వహణలో లోపాలు కనిపించడంతో ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టోర్ రూమ్, కిచెన్ పరిసరాలను ప్రతిరోజు పరిశీలించి ఫోటోలు తీసి నమోదు చేయాలని ఆదేశించారు.

**-జిల్లా కలెక్టర్ ఆదేశాలు:**
వంట ప్రారంభించే ముందు కమిటీ సభ్యులు తినిపించి, ఆహార నాణ్యతను తనిఖీ చేయాలి. విద్యార్థులతో మాట్లాడి, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం మీద దృష్టి పెట్టాలి. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడం తప్పనిసరి. విద్యార్థులకు మంచి భోజనంతో పాటు విద్యాబోధనలోనూ మెరుగులు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమగ్రమైన చర్యలతో విద్యార్థుల ఆహారం, విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## నేతాజీ హైస్కూల్లో మహాత్మ జ్యోతిబా పూలే 134వ వర్ధంతి ఘన నివాళులు..



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 28(తరంగాలు):**
మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో గురువారం మహాత్మ జ్యోతిబా పూలే 134వ వర్ధంతి కార్యక్రమం నేతాజీ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. బడుగు వర్గాల పితామహుడు, మహోన్నత సామాజిక సంస్కర్త పూలే సేవలను గుర్తు చేస్తూ, స్కూల్ కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మ పూలే సేవలు ప్రతిసారి స్ఫూర్తి కాగా, ప్రతి ఒక్కరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్ హాజరై, మహాత్మ పూలే ఆశయాలు సాధించే దిశగా ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల జీవితాలను మెరుగుపరిచేందుకు పూలే చేసిన కృషి, సమాజానికి చీకటి నుండి వెలుగును అందించిన ఆశాజ్యోతి అని వారు అన్నారు. ఈ కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీమ్లా నాయక్, హరి, నూరి, అలివేలు, సునీత, కళ్యాణి, జబీన్, వసంత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని మహాత్మ పూలే జీవిత గాథలపై చర్చలు, ఉపన్యాసాలు వినిపించారు.
కార్యక్రమం ముగింపు సందర్భంగా, మహాత్మ పూలే సేవలను స్మరించుకుంటూ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పూలమాలలతో నివాళులర్పించారు. సమాజ సేవలో పూలే ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే నిజమైన నివాళి అని ప్రతి ఒక్కరు ఆకాంక్షించారు.

# జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పుస్తకావిష్కరణ

**-డాక్టర్ జె.డి.రాజు విద్యార్థులకు పూలే ఆశయాలను పరిచయం**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 28(తరంగాలు):** మిర్యాలగూడ మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని, ఆయన మహానీయ జీవిత చరిత్రపై ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని గురుకుల విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జె.డి.రాజు పూలే ఆశయాలు, సాధనలను విద్యార్థులకు వివరించారు.డాక్టర్ జె.డి.రాజు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితాన్ని సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా హక్కు కల్పించడానికే అంకితం చేశారు. ఆయన చూపిన మార్గం సమానత్వం, స్నేహసూచిత హృదయానికి నిదర్శనం. పూలే స్థాపించిన తొలి బాలికల పాఠశాల దేశంలో సామాజిక విప్లవానికి నాంది పలికింది. అణగారిన వర్గాలకు విద్యనే శక్తిగా మారుస్తూ, మహిళా శక్తీకరణకు పునాది వేయడంలో పూలే పాత్ర అపారమైనది అని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన రచించిన జీవిత చరిత్ర పుస్తకం విద్యార్థులకు అందజేయడం ద్వారా పూలే ఆశయాలను ప్రస్తుత తరానికి చేరువ చేయాలనే ఉద్దేశాన్ని డాక్టర్ జె.డి.రాజు తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే చూపిన మార్గం యువతకు చైతన్యాన్ని నింపుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గురుకుల విద్యార్థులు, అధ్యాపకులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలను జ్ఞాపకం చేసుకుంటూ, సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ పుస్తకావిష్కరణ పూలే ఆశయాలను పునరుద్ధరించి, సామాజిక సేవకు ప్రేరణగా నిలిచిందని పాల్గొన్న వారు అభినందించారు.

# జర్నలిస్ట్ సాగర్ మృతి తీరనిలోటు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28,(తరంగాలు)** గ్రేటర్ వరంగల్ 14 డివిజన్ ఏనుమాముల ఎస్సార్ నగర్ లో వరంగల్ తూర్పు జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు ఆడెపు సాగర్ ఇటీవల నాలుగు రోజులు ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందారు. గురువారం కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్,పీసీసీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ అతని నివాసానికి వెళ్లి పూలమాలవేసి కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమ కోసం పోరాడిన వ్యక్తి అతని మరణం తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సార్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్,సీనియర్ నాయకులు సౌరం అభిలాష్,ఎస్టీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పులిచేరి రాధాకృష్ణ,గూడూరు కృష్ణ, పస్తం శంకర్,పల్లకొండ చందు, ముక్తర్,కన్ని పాల్గొన్నారు.

# వలిగొండ మండల వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఎన్నిక

**-అధ్యక్షులుగా బాలగోని హనుమంత గౌడ్**



**ఆలేరు ఆర్సీ, నవంబరు 28(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ని గురువారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.గౌరవ అధ్యక్షులుగా మారగోని శ్రీనివాస్ (తెలుగు ప్రభ), అధ్యక్షులుగా బాలగోని హనుమంత్ (కిరణాలు), ఉపాధ్యక్షులుగా రెబ్బ కుమార్ స్వామి (కే టివి),ప్రధాన కార్యదర్శిగా బల్గూరి వెంకటరెడ్డి(తరంగాలు)కార్యదర్శిగా దేశపాక కృష్ణ స్వామి,(ప్రజా గళం) కోశాధికారిగా మార్క భగవంత (ఆదాబ్ హైదరాబాద్), మీడియా ప్రతినిధిగా సంగిశెట్టి క్రిస్టోఫర్ (ప్రజా గొంతుక), సభ్యులుగా బొడిగే సుదర్శన్,సౌటవెంకటేశం (తెలంగాణ ధూంధాం),దంతూరి లక్ష్మయ్య (తెలంగాణ గళం), నీలం నరేందర్ (నిఘా),కూచిమల్ల నగేష్ (నిజం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని,తన మన బేధం లేకుండా న్యాయం కోసం ధర్మం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు మాట్లాడటం జరిగింది. ఎన్నికైనసభ్యులందరికీ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, నవంబరు 28(తరంగాలు) :** యాదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పన్నీరు వీరేశం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# యాదగిరిగుట్ట గిరి ప్రదక్షిణలో పాల్గొననున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ,నవంబరు 28(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో నేడు శుక్రవారం ఉదయం 5:30 నిమిషాలకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి గిరిప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొననున్నారు. కావున తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గంలోని భక్తులందరూ పెద్దఎత్తున ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

# మహాత్మ జ్యోతిరావు కు ఘన నివాళి



**కేసముద్రం,నవంబర్ 28, (తరంగాలు)** కేసముద్రం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్లో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు మాట్లాడుతూ 19 శతాబ్దపు సంఘసంస్కర్తల్లో రైతుల గురించి పోరాడిన ఏకైక సంస్కర్త జ్యోతిరావు పూలే తండ్రి గోవిందరావు పూల వ్యాపారి ఆయనకు కొంత భూమి ఉండేది ఆ భూమిలో పూలు పండించి పూణేలోని అంగట్లో పూలు అమ్మేవాడు చిన్నతనంలో జ్యోతిరావు పూలే కూడా పొలంలో పనిచేశాడు అలా రైతు నేపధ్య నుంచి వచ్చిన పూలే ఆనాటి శూద్రులు,అతిశూద్రులు ఎదుర్కొంటున్న వివిధ సామాజిక సమస్యలతో పాటు రైతు,కార్మిక సమస్యలపై కూడా పోరాడారన్నారు.కాండే అనే నాయకుడితో కలిసి బొంబాయిలో కార్మిక సంఘం నెలకొల్పారనీ,సామాజిక ఆర్థిక పోరాటాలు రెండింటిని ఆయన నిర్వహించారన్నారు.సనాతన ధర్మం ఎంతో గొప్పదని ఎవరు ఎంత భుజం చరిచినా అది శూద్రులను ,అతి శూద్రులకు ఎలాంటి హక్కులు లేకుండా దాసులుగా మార్చిందని దాచి పెట్టిన నిజం వర్ణాశ్రమ ధర్మాన్ని పురాణాలను వేదాలను సవాలు చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. దేశంలో నిరుపేదల కోసం మురికివాడలో నివసిస్తున్న బాల బాలికల కోసం పాఠశాల నిర్మించిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని,అంతేకాకుండా అంటరానితనాన్ని రూపుమాపడానికి అనేక పోరాటాలు నిర్వహించిన సంఘసంస్కర్త మాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు.మహాత్మ బిరుదు పొందిన మహాత్మ జ్యోతిరావు పూలే 11 ఏప్రిల్ 1827 లో పూణేలో జన్మించారనీ,నవంబర్ 28 1890లో ఆయన మరణించారన్నారు.ఆయన సేవలను స్మరించుకుంటూ ఆయన నడిచిన మార్గంలో దేశ ప్రజలు నడవాలనీ,ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ కన్న యాకయ్య,కేసముద్రం విలేజ్ మాజీ సర్పంచ్ సట్ల నరసయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్,అల్లుగొండ సావిత్ర, నీరుటి జలంధర్, కెవిపిఎస్ నాయకులు సోమారపు ఎల్లయ్య, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొన్నారు.

# నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్







**వరంగల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28,(తరంగాలు)** గ్రేటర్ వరంగల్ లోని 47 వ డివిజన్ పరిధిలో గల నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నారాయణ పాఠశాలల మూడు బ్రాంచ్ ల ప్రీమియర్ లీగ్ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఎ.నాయిని రాజేందర్ రెడ్డి,కాజీపేట మండల విద్యాధికారి బి. మనోజ్ కుమార్,జోనల్ డి.జి.ఎం. రిజ్వాన హాజరైనారు.ఈ సందర్భంగా ఎం.ఎల్.ఎ.మాట్లాడుతూ పిల్లలకు క్రీడల ద్వారా క్రమశిక్షణ మరియు అంకితభావం యొక్క విలువలు ఫిట్‌నెస్ మరియు వారి భవిష్యత్ శ్రేయస్సు కోసం జీవితకాల నిబద్ధతను తెలుపుతాయని అన్నారు. అనంతరం డి.జి.ఎం. మాట్లాడుతూక్రీడల యొక్క ముఖ్య ఉద్దేశ్యం శారీరక శ్రమ యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడం, ఫిట్‌గా ఉండటానికి ,క్రమశిక్షణను నేర్చుకోవడానికి,ఇతరులతో బాగా పని చేయడానికి క్రీడలు సహాయ పడతాయని ఇది రిమైండర్ గా పనిచేస్తుందని, క్రీడలు ఆడటం వల్ల జట్టుకృషి, నాయకత్వం,పట్టుదల వంటి ముఖ్యమైన జీవిత నైపుణ్యాలు విద్యార్థులకు నేర్పుతాయని అన్నారు.ఈ రోజున, దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు,క్రీడా సంస్థలు వివిధ కార్యక్రమాలు మరియు కార్యకలాపాలను నిర్వహిస్తాయి. వీటిలో క్రీడా ప్రదర్శనలు,స్నేహపూర్వక మ్యాచ్‌లు, ఫిట్‌నెస్ సవాళ్లు ఉంటాయి.ఈ కార్యకలాపాలు ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువకులు, చురుకుగా,ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించేలా ప్రోత్సహించడానికి రూపొందించబడ్డాయి.అనంతరం వివిధ పోటీలలో గెలిచిన జట్లకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ ములుపోజు శ్రీనివాసాచారి, జోనల్ కో ఆర్డినేటర్ లు సాయికృష్ణ, శ్యామల,శిరీష, ప్రిన్సిపాల్ లు తేజావత్ అనిత, పర్వాన,అలేఖ్య ఆర్.ఎస్.టి.లఖ్పతి, ఆర్.ఎన్.డి. కమలాకర్, డిప్యూటి ఫైర్ ఆఫీసర్ శంకర్ లింగం,పి.ఇ.టి.లు ఘనశ్యామ్,మహేష్,చిర్ర సుమన్ గౌడ్,మూడు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**నర్సింహుల పేట, నవంబర్ 28, తరంగాలు** కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షులు రామన్న గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు కల్లుగీత కార్మిక సంఘ 67వ వార్షికోత్సవాలు సిరోలు గ్రామంలో గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గాడి పెల్లి రవి గుండ గాని వెంకన్న గడ్డం యాకన్న దొనకని ఉపేందర్ గాడి పెల్లి రమేష్ శ్యాము లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా జ్యోతి రావు పూలే వర్ధంతి వేడుకలు




**చెన్నూర్, నవంబర్ 28. (తరంగాలు):** మందమర్రి పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మందమర్రి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతి రావు పూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రమోహన్ గౌడ్ ఉదారి ఆదేశాల మేరకు మందమర్రి పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సకినాల శంకర్, ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను మందమర్రి పట్టణంలో నిర్వహించడం వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తీర్మానం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. బీసీల అభివృద్ధి కోసం మందమర్రి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సకినాల శంకర్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ బలంగా కృషి చేస్తున్నామని తెలిపారు. అన్ని కుల సంఘాలు బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికై కలిసి రావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 29 వ తేదీన మంచిర్యాల పట్టణంలో నిర్వహించ తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని దానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్. గౌడ్ హాజరవుతున్నారు. కావున బీసీ సంక్షేమ సంఘం నాయకులు కార్యకర్తలు మరియు అన్ని కులాల బీసీ సంఘం నాయకులు బీసీ కుల బంధువులు బీసీ యువజన నాయకులు అందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. బిసి అభివృద్ధికై ప్రతి ఒక్క బీసీ పౌరులు నడుం బిగించి ఈ సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్, మండల అధ్యక్షులు కుదిరి అంజయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బీర వేణుగోపాలరావు, పట్టణ వైస్ ప్రెసిడెంట్ పారుపల్లి శివరామకృష్ణ, ముఖ్య సలహాదారుడు రామసానీ శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జమాల్పూర్ నర్సోజి, మునిశెట్టి సత్యనారాయణ, పోలు సంపత్, పోలు కుమార్, గట్ల సారంగపాణి, పెండ్యాల గౌతం చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఫార్మసి కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం

**-పాల్గొన్న చైర్మన్ ప్రభాకర్**




**ఆలేరు ఆర్సీ, నవంబరు 28(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం రాయగిరి పరిధిలో గల యూనిటీ ఫార్మసి కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ జయకర్ పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం కళాశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఫార్మారంగం ఎంతగానో ఉపయోగకరమైనది, ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు . ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సోమచంద్రుడు , పల్లె గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ , పిజీ కళాశాల ప్రిన్సిపాల్ సరిత , ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ జయకర్ , ఏవో సునీత , ఇస్మాయిల్, సాహితి, అమర్నాథ్, అనిత, ప్రియాంక, రాజీవ్, శ్వేత, అమూల్య, పారిజాత, మహేష్, నాగరాజు, హైమద్, దివ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల స్టాండు ప్రారంభం



**కేసముద్రం, నవంబర్ 28, (తరంగాలు)** కేసముద్రం రైల్వే స్టేషన్ గాంధీ సెంటర్ లో చింతకుంట్ల యాదగిరి నిర్వహించబోయే ద్విచక్ర వాహనాల స్టాండును స్టేషన్ మాస్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధనసరి మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,తెలంగాణ అగ్రికల్చర్ మార్కెట్ డైరెక్టర్ ఎండి అయుఖ్ ఖాన్,కొండా సురేష్,తోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ డైరెక్టర్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ కేసముద్రం మండలంలోని వివిధ ప్రాంతాల నుండి ద్విచక్ర వాహనం ద్వారా వచ్చే ప్రయాణికులు ఈ స్టాండ్ లో తమ వాహనాలను భద్రపరిచి రైలు ప్రయాణం చేయుటకు అనుకూలంగా ఉంటుందని కావున మండల ప్రజలు మరియు ఇతర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా తమ బండ్లకు సెక్యూరిటీ ఉంటుందని తెలిపాం

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం





**-మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**ఆలేరు ఆర్సీ, నవంబరు 28(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో గురువారం రోజు శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేని ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ మెంబర్లు ఆహ్వానించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి ఆశీర్వాదాలు పొంది స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మండల పరిధిలోని వివిధ కార్యక్రమాలకు హాజరై వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో గల భీమ లింగేశ్వర స్వామి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెడ్ల రేపాక గ్రామ పంచాయతీ శివారులో గల సర్వేనెంబర్ 580 మనిగండ్ల గుట్ట ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే గురుకుల విద్యాలయాలకు ఒకే చోట చేర్చే విధంగా నిర్మించ తలపెట్టే ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనాలు నిర్మాణం కోసం స్థలాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి తదితర అధికారులతో స్థల పరిశీలన చేశారు. అనంతరం వలిగొండ పట్టణ కేంద్రంలోని తొర్రూర్ క్రాస్ రోడ్డు వద్ద నూతనంగా స్థాపించిన మత్స్యాద్రి వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ పసల సుధాకర్, డాక్టర్లు నెలకొల్పిన వైద్యశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి రెవిన్యూ అధికారులు ఆయా శాఖల అధికారులు వలిగొండ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 29న సీనియర్ మహిళల జిల్లా స్థాయి కబడ్డీ జట్టు ఎంపిక

**-జిల్లా కబడ్డీ అసోసియేషన్ వెల్లడి**





**కుత్బుల్లాపూర్ తరంగాలు** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు 29నవంబర్2024 శుక్రవారం రోజున మధ్యాహ్నం 2.00గంటలకు సీనియర్ మహిళ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జట్టు ఎంపికలు కాసాని కబడ్డీ అకాడమీ బాచుపల్లి నందు జరుగుతాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ చంద్రహాస్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొనదలచిన వారు మహిళ కబడ్డీ క్రీడాకారులు - 75 కేజీల లోపు బరువు ఉన్న వారు తమ ఆధార్ కార్డు తో హాజరు కావలెనని, వివరాలకు షకీల్ (మొబైల్ నెంబర్ 7396749998)ను సంప్రదించవచ్చని, ఎంపికైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా జట్టు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో 7డిసెంబర్2024 నుండి 10డిసెంబర్ 2024 వరకు నిర్వహించే 71వ సీనియర్ మహిళా అంతర్ జిల్లా కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లా మహిళా జట్టు పాల్గొంటుందని పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన మహిళ కబడ్డీ క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలలో పాల్గొని తమ ప్రతిభ కనబరిచి పైన పేర్కొన్న కబడ్డీ పోటీలలో సత్తా చాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలి.

**-నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .**



**నర్సంపేట ఆర్సి నవంబర్ 28 (తరంగాలు):** ఈరోజు హన్మకొండ హంటర్ రోడ్ లోని నాని గార్డెన్స్ లో నవంబర్ 29 శుక్రవారం దీక్షా దివాస్ కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుంది .బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని. బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఒక అపూర్వ ఘట్టం, యావత్ తెలంగాణ ప్రజలని, తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను ఏకం చేసిన దీక్ష తెలంగాణ ప్రజానీకానికి దీక్షా దివస్ శుభాకాంక్షలు తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివస్ నిలుస్తుంది. 2009 నవంబర్ 29వ తేదీన భారత రాష్ట్ర సమితి (అప్పటి టీఆర్ఎస్) అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి, స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసింది. దీక్షకు వెళ్లే ముందు తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండ వర్గాల తెలంగాణ ప్రజలను ఏకం చేసింది. సమగ్ర భారత దేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చింది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి. కులాలకు, మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివాస్ అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్ర మానికి నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు , నాయకులు , ప్రజా ప్రతినిదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు



**నర్సంపేట ఆర్సి నవంబర్ 28(తరంగాలు):** నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు జి. భాను శ్రీ, వై.యశ్వంత్, డి. అభినవ్ రామ్, ఏ. తనుష్, వి. వెంకట సుస్వర, జి. ప్రత్యూష, పి.ఆరాధ్య, జె.హర్షవర్ధన్, టి.నేష్ కుమార్, పి.దేవాంశ్, జి.నేష్ కుమార్, ఎం.కరుణి, ఏ.శ్రీకా, జి.మేఘన లు ఈనెల 26వ తేదీన జె.ఎన్.ఎస్ గ్రౌండ్స్ హన్మకొండ లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో పాల్గొని అండర్-8 ,అండర్ -10 , అండర్ -12 కేటగిరీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. వీరిలో జి.భాను శ్రీ . ఏ.శ్రీక లు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ విద్యార్థులు డిసెంబర్ ఒకటవ తారీఖున మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు , ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, స్టేట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి . ఇన్చార్జి రాధా, వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్, రజిత . ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## బాలుర వసతి గృహంలో నిద్రించిన మండల ప్రత్యేక అధికారి






**ఆలేరు ఆర్సీ, నవంబరు 28(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంలో మండల ప్రత్యేక అధికారి రాజారామ్ గురువారం రాత్రి విద్యార్థులతో పాటు నిద్రించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల ఇంచార్జి ఎంపీఓ, సూపరింటెండెంట్ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**ఆలేరు ఆర్సీ, నవంబరు 28(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ను గురువారం రాత్రి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. హాస్పిటల్ లో సిబ్బంది కొరత ఉందని ఎమ్మెల్యే దృష్టికి డ్యూటీ లో ఉన్నవారు తీసుకు వెళ్లారు. ఎక్స్ రే నిర్వాహకులు లేకపోవడం వలన హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి, ఎక్స్ రే నిర్వాహకుని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా గడువు ముగిసిన ఇంజక్షన్లు లభ్యమయ్యాయి, ఎమర్జెన్సీ ప్లేస్ లో గడువు ముగిసిన ఇంజక్షన్లు పెట్టడం ఏంటని వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి గడువు ముగిసిన మందులను తొలగించాలన్నారు. ఆ తర్వాత వైద్యం తీసుకుంటున్న రోగులను మందలించి వారి ఆరోగ్య పరిస్థితులను, డాక్టర్లు వైద్యాన్ని ఏరకంగా అందిస్తున్నారు ఆస్పత్రిలో సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.

## బొల్లెపల్లి హై స్కూల్ ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం

**పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ రాకపోవడంపై కలెక్టర్ అసహనం**



**ఆలేరు ఆర్సీ, నవంబరు 28(తరంగాలు) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను ఉపాధ్యాయులు బోధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. గురువారం భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి చదువుచున్న విద్యార్థిని,విద్యార్థులకు ఇంగ్లీష్ చెప్పి వ్రాయించారు. ఇంగ్లీషులో విద్యార్థులు వెనకబడి ఉండడం గమనించడం జరిగింది. విద్యార్థులు కనీసం ఒక్క సెంటెన్స్ కూడా చదవకపోవడం మరియు సరిగ్గా ఇంగ్లీష్ లో వ్రాయకపోవడంపై ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ఇంగ్లీష్ తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. హెడ్ మాస్టర్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని ఆదేశించారు. విద్యార్థులు చదువే మార్గదర్శకంగా తీసుకోవాలని, విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటేనే తల్లిదండ్రులకు సమాజంలో మంచి పేరు, భవిష్యత్ బాగుంటుందని అన్నారు. విద్యార్థులకు చదువు విషయంలో హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని, పిల్లల భవిష్యత్తు మీ చేతిలో ఉందని గుర్తించాలన్నారు. విద్యార్థుల చదువు విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ పాండు, ఉపాధ్యాయులు మున్ని పద్మలత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి.





**-జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించిన.దుగ్గొండి సీఐ సాయి రమణ.**

**నర్సంపేట ఆర్సి నవంబర్ 28 (తరంగాలు):** దుగ్గొండి మండలం గిర్ని బావిలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుగ్గొండి సర్కిల్ సీఐ సాయి రమణ . దుగ్గొండి ఎస్ ఐ నీలోజు వెంకటేశ్వర్లు. విచ్చేసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం దుగ్గొండి సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు భోజన విరామం అనంతరం ఏర్పాటుచేసిన సభను పురస్కరించుకొని గురుకుల పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ మత్తు పానీయాల నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని దుగ్గొండి సీఐ సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో సీఐ మాట్లాడుతూ మైనర్లు డ్రైవింగ్ చేయరాదని ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సెల్ ఫోన్ అవసరానికి మాత్రమే వినియోగించాలని దొంగతనాలు ఆన్లైన్ మోసాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రగ్స్ మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని బాల్యవివాహాలు అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు తక్షణమే డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని అదేవిధంగా ఆన్లైన్ మోసాలను పసిగట్టి వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ నీలోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యక్తిగత క్రమశిక్షణ ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలేను స్మరిస్తూ తన ఆశయాలకు అనుగుణంగా చదువును ఆయుధంగా మలచుకొని ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన విద్యను పౌష్టికారాన్ని హాస్టల్ సదుపాయాన్ని వినియోగించుకొని విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏటీపీ , డిప్యూటీ వార్డెన్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై యాత్ర .

**-నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ లో పాల్గొన్న**
**-వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి..**



**నర్సంపేట ఆర్సి నవంబర్ 28 (తరంగాలు):** నర్సంపేట నియోజకవర్గస్థాయిలో యాత్ర ప్రాముఖ్ కట్ల రామచంద్రరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై భారతీయ జనతా పార్టీ చేపట్టబోతున్న యాత్ర కార్యక్రమంపై నిర్వహించిన నర్సంపేట నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పాదయాత్ర ప్రాముఖ్ రత్నం సతీష్ షా , జిల్లా పాదయాత్ర సహ ప్రాముఖ్ జలగం రంజిత్ తో కలిసి పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నిర్వహించబోయే యాత్ర కార్యక్రమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై చార్జిషీట్ తయారు చేయాలని తెలియజేశారు. అలాగే ప్రతి మండలంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపు తూ యువ మోర్చా నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించాలని తెలియజేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని తెలియజేశారు. లఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు, నర్సంపేట కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శులు గుడిపూడి రాధాకృష్ణ తడుక అశోక్ గౌడ్, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న, నియోజకవర్గ యాత్ర సహ ప్రాముక్ తడుక వినయ్ గౌడ్, నల్లబెల్లి మండల అధ్యక్షులు బోద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, దుగ్గొండి మండలం అధ్యక్షులు నెదురు రాజేందర్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షుడు నాయిని అశోక్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపల్లి రాజేందర్ గూడూరు సందీప్, దుగ్గొండి మండల ప్రధాన కార్యదర్శి చెల్పూరి రాజు, నల్లబెల్లి యువ మోర్చా అధ్యక్షులు తిరుపతి, యువ మోర్చా నాయకులు సామల ప్రవీణ్ పార్టీ నాయకులు యువమోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







**ఆలేరు ఆర్సీ, నవంబరు 28(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని వెనకబడిన తరగతుల బాలుర (మహాత్మ జ్యోతిరావు పూలే) వసతి గృహాన్ని గురువారం రాత్రి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో హాస్టల్ ను క్షేత్రస్థాయిలో సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారికున్న సమస్యలు తెలుకున్నారు. హాస్టల్ లోని తరగతి గదులు,కిచెన్,వాష్ రూములు,నీటి సౌకర్యం, బియ్యం,ఆహారం,కూరగాయలు, పండ్లు పరిశీలించి నాణ్యతగా ఉన్నాయా లెవా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమకు శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని దుప్పట్లు అందజేయాలని కోరారు. చలి తీవ్రత దృష్ట్యా తమకు వేడి నీరు అందించాలని విద్యార్థులు ప్రభుత్వ విప్ ను కోరారు. తమ వసతి గృహంలో సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేసి, ఉన్నత విద్యకు సహకరించాలని కోరారు. అనంతరం ఆయన వసతి గృహం నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. బీర్ల ఫౌండేషన్ తరపున విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. వసతి గృహము కార్పొరేటర్ స్థాయిలో ఉందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు వైద్యం అందించేందుకు అప్పటికే ఆదేశాలు జారీ చేశారన్నారు.

# హనుమకొండ జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ప్రమాణస్వీకారం





**-పాల్గొన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**


**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 28 (తరంగాలు)**

హనుమకొండ జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ గా మహమ్మద్ అజీజ్ ఖాన్ ప్రమాణస్వీకారం లో పాల్గొన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లను కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మన్,ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు లకు గజమాలతో సత్కరించారు. హనుమకొండ జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మొహమ్మద్ అజీజ్ ఖాన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వర్దన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ,రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య,రాష్ట్ర గ్రంధాలయం సంస్థ చైర్మన్ రియాజ్ మొదటగా గ్రంధాలయంలో సరస్వతి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళీలు అర్పించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ...ప్రపంచంలో మేదో శక్తిని పెంపొందించాలంటే, మేధావులను తయారు చేయాలన్న గ్రంధాలయలు వారధిగా ఉంటాయన్నారు. ప్రస్తుత సమాజంలో ఇంటర్నెట్ కాలంలో గ్రంధాలయాలకు ఆదరణ కరువైందన్నారు.నూతన చైర్మన్ గా ఎన్నికైన అజీజ్ ఖాన్ గ్రంధాలయాలకు పూర్వవైభవం తీసుకు రావాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సమయానుకూలముగా సముచిత స్థానం కల్పించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. గతంలో నేను చైర్మన్ ఉన్నప్పుడు గ్రంధాలయాల్లో ఇంటర్నట్ సేవలను ప్రారంభించడం జరిగిందని అన్నారు.

**అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-..**

గ్రంధాలయాలు అంటేనే ఒక్క దేవాలయాలగా భావిస్తాం...విద్యార్థులకు మేధాశక్తి పెంపొందించడంలో కృషి చేసిన రియాజ్ గారికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మంచి రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గా నియమించడం చాలా అభినందనీయం...హనుమకొండ జిల్లా గ్రంధాలయానికి వన్నె తెచ్చే విధంగా గతంలో పనిచేసి నేడు మరల రెండవసారి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి నా ప్రత్యేక ఆశీస్సులు అభినందనలు తెలియజేశారు...విద్యా విధానం మరియు పోటీ పరీక్షల నిమిత్తం చదువుకోవడానికి డబ్బులు లేకున్నా సమయంలో గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలను చదువుకున్నాము కానీ నేడు స్మార్ట్ ఫోన్స్ వచ్చేసరికి అరచేతుల్లో ప్రపంచాన్ని ఛేదించగలుగుతున్నా అందువల్ల గ్రంధాలయం మీద చాలా మక్కువ అనేది పోయిందన్నారు....గ్రంధాలయాలనేవి భారతదేశపు రూపురేఖలు మార్చాయి ఉద్యమాలలో ఎక్కువ శాతం ఐక్యతగా ఉండాలని ఆ జ్ఞానాన్ని అందరికీ పంచాలని గొప్ప విద్యవేతల గ్రంధాలయలే వారధిగా పనిచేసే అన్నారు...స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు అధిష్టానం ముందు అజీజ్ ఖాన్ పేరును ప్రతిపాదించగా ముక్తకంఠంతో అందరూ అతనికి సహకరించడం జరిగిందన్నారు.అందరితో కలుపుగోలుగా సౌమ్యుడిగా ఉంటూ ఒక స్ఫూర్తితో ముందుకు వెళ్తున్న అజీజ్ ఖాన్ కు నా ప్రత్యేకంగా ఆశీస్సులు ఉంటాయన్నారు.గ్రంధాలయాలు అందరికీ ఉపయోగపడేలా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మేధావంతులు,విద్యార్థులు గ్రంథాలయాలలో పోటీ పరీక్షల కు సిద్ధం అయ్యే వారికి అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండేలా ఏ పుస్తకం కావాలన్నా అందుబాటులా ఉండే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మహమ్మద్ రియాజ్, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ,రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య,కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా అజీజ్ ఖాన్ ప్రమాణస్వీకారం..





**వరంగల్ టౌన్ తరంగాలు**

హనుమకొండ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్ ప్రమాణ స్వీకారం చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, సమక్షంలో ప్రమాణస్వీకారం నిర్వహించారు. మొదట గ్రంథాలయంలో సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరంగ్రంథాలయం ఎదుట ఏర్పాటు చేసిన సభలో ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రపంచంలో మేధోశక్తిని పెంపొందించాలంటే, మేధావులను తయారు చేయాలన్నా గ్రంథాలయాలు వారధిగా ఉంటాయని,ప్రస్తుత ఇంటర్నెట్ కాలంలో గ్రంథాలయాలకు ఆదరణ కరువైందన్నారు. నూతన ఛైర్మన్గా ప్రమాణస్వీకారం చేసిన మహ్మద్ అజీజ్:ఖాన్ మాట్లాడుతూ గ్రంథాలయాలకు పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అజీజ్ ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు రవీందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా , కార్యదర్శి నయీం కోశాధికారి మహమ్మద్ అమీర్, ఎం డి రసూల్ , మహమ్మద్ మస్తాక్, ఎం డి శకిర్ , ఎం డి బషీర్ , సయ్యద్ అక్బర్ మహమ్మద్ గౌస్ ,గుండు శీను రజిత, నెక్కొండ కిషన్ కవిత, ముఖ్య నాయకులు, జిల్లా అధికారులు, లైబ్రరీ కార్యదర్శి శశిజాదేవి, డిప్యూటీ లైబ్రేరియన్ కరుణకుమారి, గ్రేడ్-2 లైబ్రేరియన్ మన్సుర్, గ్రేడ్-3 లైబ్రేరియన్ పురుషోత్తంరాజు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, టైపిస్ట్ కుమారస్వామి,ఇంటర్నెట్ సెక్షన్ ఇంఛార్జి రాజేష్, రికార్డు అసిస్టెంట్ కొండయ్య పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**ఐనవోలు,28నవంబర్,తరంగాలు:**

బాధిత కుటుంబ సభ్యులను వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.ఐనవోలు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కాటబోయిన వెంకటయ్య,బేతి సమ్మిరెడ్డి,గాదె ఏలియా అనారోగ్యంతో మరణించగా గురువారం ఎమ్మెల్యే నాగరాజు మృతుల నివాసాలకు చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిదంగా మండలంలోని నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన మైదం రజిత, మైదం సంధ్య,కట్కూరి మమత లు ఇటీవలే మరణించగా వారి



కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఐనవోలు మండల కేంద్రానికి చెందిన కొత్తూరి ప్రతాప్,నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన కట్కూరి బాబు లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా బాధితులను ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐనవోలు మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రాయపురం సాంబయ్య,మాజీ ఎంపీటీసీ బొల్లెపెల్లి మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి కొడుకుల ప్రాణాలకు కారకులైన వారిపై కేసు నమోదు



**సంగారెడ్డి,28నవంబర్,తరంగాలు:**

సంగారెడ్డి జిల్లా అందోలు మండలం చింతకుంట మంజీరా నదిలో దూకి తల్లి,కొడుకులు అత్మహత్యకు పాల్పడిన ఘటనలో కారకులైన గ్రామస్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు జోగిపేట సిఐ అనిల్ కుమార్ ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.మృతుని తండ్రి యాదయ్య జోగిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.ఈ నెల 24వ తేదీన (ఆదివారం) చింతకుంటకు చెందిన చాంద్పాషా ఇంట్లో జరిగిన విందుకు సంగారెడ్డికి చెందిన బంధువులు టాటా ఏసీ ఆటోలో హాజరుకాగా,అదే రోజు రాత్రి ఆటో కనిపించలేదు.గ్రామానికి చెందిన వడ్ల శ్యామ్ ఆటోను ఎత్తుకెళ్లాడని సోమవారం చింతకుంట గ్రామ పెద్దలకు తెలిపారు.దీంతో గ్రామ పెద్దలు మంగళవారం వడ్ల శ్యామ్ కుటుంబీకులను పిలిపించి పంచాయితీ నిర్వహించారు.ఆటో చోరీకి పాల్పడినందుకు గాను గ్రామ పెద్దలు రూ.5 లక్షల జరిమానాను చెల్లించాలంటూ వడ్ల శ్యామ్,అతని కుటుంబీకులపై ఒత్తిడి తీసుకొచ్చారని పెర్కొన్నారు. జరిమానాను చెల్లించలేని పరిస్థితుల్లో ఉండడంతో పాటు గ్రామంలో పరువు పోయిందని భావించి వడ్ల శ్యామ్ (21) అతని తల్లి వడ్ల బాలమణి(45)లు తీవ్ర మనస్థాపానికి గురై మంగళవారం చింతకుంట వద్ద మంజీరా నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు.ఈ మేరకు మృతుని తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అనిల్ కుమార్ తెలిపారు.

# ఫుడ్ పాయిజన్ ఘటనలను నిరసిస్తూ పాఠశాలల బంద్ కు ఎస్ఎఫ్ఐ పిలుపు




**సంగారెడ్డి,28నవంబర్,తరంగాలు:**

ఈ నెల 30న ఫుడ్ ఫాయిజన్ ఘటనలు,ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ కు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది.గురువారం ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ బస్టాండ్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో న్యూ బస్టాండ్ వద్ద నిరసన తెలపడం జరిగిందన్నారు.రాష్ట్రంలో వరుసగా ఫుడ్ ఫాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని, విద్యార్థులు చనిపోతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు,గురుకులాలు సమస్యలతో సతమతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రక్షణ కరువై,పర్యవేక్షణ లేకుండా పోతున్నాయని అన్నారు.రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి మంత్రి లేకుండానే 1 సంవత్సరం గడిచిపోతుందని,ఈ సమస్యల పై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయిందని ఆరోపించారు.అందుకే ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా ఈనెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి విద్యాశాఖ, వసతిగృహాలు, గురుకులాలు,కెజిబివిలపై రివ్యూ చేసి సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుందని అన్నారు.విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఈ సమస్యపై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని,30న జిల్లా వ్యాప్తంగా బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు,రాజు,శ్రీశైలం,రవి,నవీన్, శ్రీను,సాయి, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రవాణా చట్టరీత్యా నేరం

**నర్సంపేట ఎస్సై రవికుమార్**




**తరంగాలున్యూస్,నర్సంపేట,28నవంబర్:**

మాదక ద్రవ్యాలు రవాణా చేయడం చట్టరీత్యా నేరమని నర్సంపేట ఎస్సై రవికుమార్ అన్నారు.నర్సంపేట పట్టణ కేంద్రంలో మాదకద్రవ్యాలు,సైబర్ క్రైమ్ పై పోలీసులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ నిషేధిత గంజాయి,గుట్కా,పాన్ పరాక్,తంబాకు రవాణా చేయడం చట్టరీత్యా నేరమని,రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,సైబర్ క్రైమ్ రోజురోజుకు పెరుగుతుందని దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అపరిచితుల నుండి ఫోన్ వచ్చినా వారికి వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదని అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో పోలీసు వ్యవస్థ ఎప్పటికీ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# పట్టుబడిన గంజాయిని దహనం చేసిన పోలీస్ అధికారులు





**వరంగల్,28నవంబర్,తరంగాలు:** తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో పోలీసులు నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న సుమారు ఒక కోటి ముప్పై మూడు లక్షల రూపాయల విలువైన ఐదు వందల ముప్పై ఐదు కిలోల గంజాయిని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీ రవి పర్యవేక్షణలో హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని అమ్మవారిపేట శివారు ప్రాంతంలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్ పరిశ్రమలోని బాయిలర్ లో పట్టుబడిన గంజాయిని దహనం చేశారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్.ఐ రాజు,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్టస్థాయి ఇన్స్పైర్ ప్రోగ్రాంకు సుంచు శ్రీవాణి ఎంపిక





**తరంగాలు, నర్సంపేట ఆర్సీ,28నవంబర్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాదన్నపేటలో 9వ తరగతి చదివుతున్న విద్యార్థిని సుంచు శ్రీవాణి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ ప్రోగ్రాం కు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలూరు రామచంద్రు తెలిపారు. జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ కార్యక్రమం శివాని పబ్లిక్ స్కూల్లో పాఠశాల విద్యాశాఖ వరంగల్ ఆధ్వర్యంలో నవంబర్ 26 నుండి 28 వరకు నిర్వహించారన్నారు.ఈ ఇన్స్పైర్ ప్రదర్శనలో 148 ప్రదర్శనలతో జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా అందులో 14 ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారన్నారు.వాటిలో మాదన్నపేట పాఠశాల విద్యార్థిని సుంచు శ్రీవాణి ఎంపిక అవ్వడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలూరి రామచంద్రు,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.శ్రీవాణి గైడ్ టీచర్ అర్చన కృతజ్ఞతలు తెలిపారు.శ్రీవాణి తయారుచేసిన ఎగ్జిట్ వర్షాకాలంలో ఎక్కువ బట్టలను తక్కువ సమయంలో సులభంగా ఆరబెట్టడం ప్రదర్శనను చాలా చక్కగా వివరించారు.డివైస్ ఫర్ డ్రైవింగ్ మోర్ క్లోత్స్ ఇన్ షార్ట్ టైం డ్యూరింగ్ రేని సీజన్ తక్కువ ఖర్చుతో ఈ ప్రదర్శనను నిర్వహించడం అభినందనీయమని రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వాముల పడిపూజ





**కన్నాయిగూడెం,28నవంబర్,తరంగాలు:** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంలో అయ్యప్ప స్వాములు పడిపూజ నిర్వహించారు.అయ్యప్ప స్వామి కల్వచర్ల ప్రకాష్ ఇంటి వద్ద గురువారం పడిపూజ ఏర్పాటు చేయగా మంగపేట గురుస్వామి కన్నాయిగూడెం గురుస్వామి ఆధ్వర్యంలో పూజ, భజన కార్యక్రమాలు నిర్వహించారు.పడిపూజ కార్యక్రమం ఆద్యంతం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,భక్తులు,కుటుంబ సభ్యులు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ సీఎం రేవంత్ లక్ష్యం





**-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి**

**వర్ధన్నపేట ప్రతినిధి ,28నవంబర్,(తరంగాలు ):** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని, ప్రజా ఆరోగ్యమే సీఎం రేవంత్ లక్ష్యమని వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి అన్నారు.గురువారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం, ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి చెక్కులను మండలంలోని ఇల్లంద,కట్ర్యాల,చెన్నారం,నల్లబెల్లి, రాందాన్ తండా,ల్యాబర్తి,దమ్మన్నపేట,రామవరం, అంబేద్కర్ నగర్,గ్రామాలలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు.

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి మాట్లాడుతూ** గత ప్రభుత్వం కంటే వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు చాలా మెరుగైన పాలన అందిస్తూ సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న కొద్ది కాలంలోనే ఆపద్బాంధవుడిలా సీఎం రేవంత్ రెడ్డి ద్వారా అతి త్వరలో చెక్కులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డికి,స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం,గ్రామ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చదువే చెరుగని ఆస్తి





**-మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ**
**-ఆర్థిక పరిస్థితులు విద్యకు అడ్డు కాదు**
**-ఎమ్మార్వో ఫణి కుమార్**
**-ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకోవాలి**
**-ఎస్సై రాజేష్ రెడ్డి**

**తరంగాలు న్యూస్,28నవంబర్,చెన్నారావుపేట:** విద్య తోటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని,చదువే చెరగని ఆస్తి అని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు.గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో కస్తూరిబా బాలికల హాస్టల్లో 300 మంది విద్యార్థులకు కలామ్స్ ఫౌండేషన్ ఉప్పరపల్లి అందే యాదగిరి-లావణ్య,మమ్మద్ హాఫీజ్,మమ్మద్ నజియా బేగం వారి సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ,ఎమ్మార్వో ఫణి కుమార్,ఎంపీడీవో శ్రీవాణి,ఎంఈవో బైరి సరళ, ఎస్సై రాజేష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఉద్దేశంతో ప్రభుత్వాలు కస్తూర్బా స్కూల్ ప్రారంభించారని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సమన్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఎన్ని ఆస్తులు అంతస్తులు ఉన్నా అవి చిరకాలం ఉండవని విద్యనే ఎల్లప్పుడూ మనకు సహకారంగా ఉంటుందని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో ఫణి కుమార్ మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితులు విద్యకు అడ్డు కాదని,వీధిలైట్లకింద కూర్చుని చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన ఏపీజే అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.దుప్పట్ల దాత అందేయాదగిరి లావణ్య మాట్లాడుతూ విద్యతోటే సమాజంలో గౌరవ మర్యాద దక్కుతాయని,విద్య తోటే సమాజంలో మంచిగుర్తింపు సాధ్యమవుతుందని, ఉన్నతమైన ఆశయాలను సాధించాలంటే విద్య ప్రధానమని ఆయన అన్నారు.విద్య పరంగా నా నుండి ఎల్లవేళలా మీకు సహకారం ఉంటుందని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మిట్టపల్లి జ్యోతి,కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాషమియా, పరికి మధుకర్,మరో దాత మహమ్మద్ హాఫీజ్, లీగల్ అడ్వైజర్ ఊడుగుల రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యు ఓ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నర్మెట యాదగిరి,బొమ్మెర యాలాద్రి, కలామ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు పోగుల అశోక్, కోశాధికారి హనుమాన్ల రాజేందర్,పెల్లి ప్రభాకర్ ఊడుగుల రాజ్ కుమార్,ఉపాధ్యాయురాలు రాజలక్ష్మి,విజేత,రజిత, షాహిన,కవిత,సప్న,భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలతో బీసీ రాజ్యాధికారం సాధిస్తాం...

**-టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది నర్రి స్వామి**

**తరంగాలు, హైదరాబాద్ నవంబర్ 28 :** తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్యత వేదిక గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మజ్జిగ కృష్ణ కురుమ అధ్యక్షతన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమానులేసి నివాళులు అర్పించారు,అనంతరం నర్రి స్వామి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభివృద్ధికి, మహిళా విద్యా వ్యాప్తికి, వితంతు వివాహాలను ప్రోత్సహించడానికి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారమే ప్రధానంగా ఉండాలన్నటువంటి తెలియజేసిన గొప్ప నవయుగ వైతాళికుడు తన అనంతరం ఈ ఆశయాలను కొనసాగించడం కోసం అంబేద్కర్ శిష్యునిగా ఎన్నుకొని రాజ్యాంగాన్ని నిర్మించడంలో అంబేద్కర్ గారి ఆత్మగా పనిచేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే గారు వారి ఆశయాలను కొనసాగిస్తూ బీసీ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తామని హైకోర్టు న్యాయవాది నరి స్వామి తెలియజేశారు న్యాయవాద వృత్తి ద్వారా ప్రజలకు సేవ చేస్తున్న నర్రి స్వామికి ఘన స్వాగతం పలుకుతూ కార్యకర్తలంతా శాలువాలతో సన్మానించారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క రాజు మహిళా నాయకులు రాజేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి అనిమల్ల శ్రీరామ్, ముశం చంద్రశేఖర్ మనోన్,సంకోజు మనురత్నం,లక్ష్మణాచారి,విజయ్ కుమార్, అండాలు, ప్రశాంత్,ఈశ్వర చారి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**తరంగాలు ఆర్సీ,నల్గొండ, 28నవంబర్,నల్గొండ:**
జర్నలిస్టుల సమస్యలన్నీ తన దృష్టిలో ఉన్నాయని, ఖచ్చితంగా అన్ని సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. గురువారం నల్గొండ క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్,నల్గొండ నూతన కార్యవర్గ సభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని,కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేయడంతో పాటు శాలువాతో సత్కరించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో మొదటి నుండి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని,వారికి న్యాయం చేయాలని,అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇంటి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ తరపున విజ్ఞప్తి చేశారు. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్రస్థాయిలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల పై ఒక పాలసీని తయారు చేస్తున్నామని,దానికి అనుకూలంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇంటి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ వర్గానికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి గుండాల యాదగిరి,గౌరవాధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి,ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు జూలకంటి అశోక్ రెడ్డి,నేతి ఉపేందర్,ఉయ్యాల లింగయ్య,రవీందర్ రెడ్డి,ఎండి సయ్యద్,అశ్వాక్ అహ్మద్,రామకృష్ణ,బజరంగ్ ప్రసాద్, సోమ చంద్రశేఖర్,రాంప్రసాద్,సత్యం, దశరథ,విజయ్ కుమార్,గుడిపాటి శ్రీనివాస్,అశోక్, మాధురి యాదగిరి, మీసాల శ్రీను,లింగయ్య, వెంకన్న,బలరాజు,కృష్ణ,శ్రీను,భాస్కర్,రవి, మట్టయ్య,కంది శ్రీను,కోటగిరి రామకృష్ణ,చిక్కుల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# జీవనభృతి,కొత్త పెన్షన్లు,ఇండ్లు, ఇండ్ల స్థలాలు తక్షణమే ఇవ్వాలి

**-ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు జీవన భృతి 12000 ఇవ్వాలి**
**-తిరుమలాయపాలేం మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత**



**పాలేరు ఆర్సీ,28నవంబర్,తరంగాలు:**
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే జీవనభృతి,కొత్త పెన్షన్లు,ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య,జిల్లా అధ్యక్షులు రేపాకల శివలింగం డిమాండ్ చేశారు. గురువారం జీవనభృతి,కొత్త పెన్షన్లు,ఇండ్లు,ఇండ్ల స్థలాలు,ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షలు,జీవన భృతి 12000, రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ తిరుమలాయపాలేం మండల తహసీల్దార్ పీవీ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య,జిల్లా అధ్యక్షులు రేపాకల శివలింగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి కావస్తున్న 2023 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని ఆరోపించారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, కనీస వేతనం 600 రూపాయలు ఇస్తూ,50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడెంటి కార్డులు ఇచ్చి నెలకు 10000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ ఐదు లక్షలు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐదు లక్షలు మొత్తం పది లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య,వైద్యం,ఉచితంగా అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీ ప్రకారంగా 12000 రూపాయల జీవన భృతి వెంటనే ఇవ్వాలన్నారు. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతులకు ఇచ్చే విధంగా ప్రమాద జీవిత బీమా వర్తింప చేయాలని అదేవిదంగా ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని వ్యాధులకు ఉచితంగా వైద్యం అందించాలన్నారు. వ్యవసాయ కార్మికుల పిల్లలకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని,వికలాంగులకు,బోదకాలు (ఫైలేరియా) వ్యాధిగ్రస్తులకు నెలకు పదివేల రూపాయలు తో పాటు ఉచితంగా మందులు సరఫరా చేయాలని కోరారు. ఉపాధి హామీ పనిలో ప్రమాదం జరిగితే ప్రభుత్వ వైద్యం అందించాలని,ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆసరాగా ఉండాలని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు పార,గడ్డపార, బొచ్చెలు,టెంట్లు,ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్టు ఇవ్వాలని తమ డిమాండ్లన్నింటినీ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు,సోమనపల్లి వెంకటేశ్వర్లు,పోతగంటి సతీష్,తోకల సీతారాములు,కోతుల కిషన్,బొర్రాజు పార్వతమ్మ, పులిపలుపుల వెంకటమ్మ,బుర్ర విజయ,గోపగాని మమత,తిమ్మిడి రజిత,గొర్రెపాటి వీరయ్య, దారమళ్ళ వెంకన్న,గొర్రెపాటి రామచంద్రు,గొర్రెపాటి నాగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశ పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్వర్ణ పతకం సాధించిన వస్కుల నిశాంక

**అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హనుమకొండ,28నవంబర్,తరంగాలు:**
తమిళనాడు రాష్ట్రంలో జరిగిన దక్షిణ భారతదేశ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వస్కుల నిశాంక స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. 52 కేజీల మహిళల విభాగంలో జరిగిన ఈ పోటీలలో స్క్వాడ్ 100 కిలోలు,బెంచ్ ప్రెస్ 50 కిలోలు,డేట్ లిఫ్ట్ 120 కిలోలు,ఓవరాల్ గా 270 కేజీలు బరువులు ఎత్తి స్వర్ణ పతకం సాధించింది. ఈ సందర్భంగా నిశాంక హనుమకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను మర్యాద పూర్వకంగా కలిశారు. దీంతో స్వర్ణ పతకం సాధించిన నిశాంక ను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిశాంక మన తెలంగాణ రాష్ట్రానికి ఒక స్వర్ణ పథకం సాధించడం గర్వకారణం అని,1వ డివిజన్ పరిధిలోని నేషనల్ జిమ్ లో శిక్షణ తీసుకుంటుందని,పవర్ లిఫ్టింగ్ జిల్లా కోచ్ సంగాల కమల్,వస్కుల నిశాంకను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అభినందించారు. ఇంకా ఎన్నో జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని,ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షుడు దేవరకొండ అనిల్ కుమార్,క్రీడకారులు,తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ,అంగన్వాడీ కేంద్రాలలో తహసీల్దార్ తనిఖీలు



**వర్ధన్నపేట,28నవంబర్,తరంగాలు:**
ఇటీవల గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురవుతున్నారన్న నేపథ్యంలో వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ కస్తూర్బా గాంధీ,అంగన్వాడీ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు తహశీల్దార్ విజయ్ సాగర్ వర్ధన్నపేట మున్సిపాలిటీలోని గుబ్బెడి తండా,భవానికుంట తండా,మండలంలోని ఇల్లంద గ్రామ కస్తూర్బా గాంధీ పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు ఎలాంటి ఆహారాన్ని అందిస్తున్నారని వాకబ్ చేశారు. బియ్యం,కోడిగుడ్లు,పప్పులు,నూనె వంట సామాగ్రిలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని స్కూల్స్,అంగన్వాడి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అసీఫ్,సీనియర్ అసిస్టెంట్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## బోదకాలు(ఫైలేరియా) బాధితులకు 10,000 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి

**ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు**



**పాలేరు ఆర్సీ,28నవంబర్,తరంగాలు:**
తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో బోదకాలు (ఫైలేరియా) వ్యాధిగ్రస్తులకు పెన్షన్లు రావట్లేదని వారందరికీ పెన్షన్ వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకే ఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు. గురువారం తిరుమలాయపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిల్వర్ సాహెబ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోదకాలు పైలేరియా బాధితులకు ఉచితంగా మందులు,దోమతెరలు,వికలాంగులుగా గుర్తించి సదరం సర్టిఫికెట్లు ఇవ్వాలని,పరీక్షలు,దోమలు కుట్టకుండా,పుట్టకుండా చేయాలని కోరారు. మండలంలో ఆసరా పెన్షన్లు రాని వృద్ధులు, వికలాంగులు,ఒంటరి మహిళలు,గీత,చేనేత, వ్యవసాయ కార్మికులకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బోదకాలు బాధితులతో పాటు ఇతర పెన్షన్ దారులకు అందరికీ పెన్షన్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని లేనియెడల ప్రజా పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోదకాలు బాధితులు బొర్రాజు పార్వతమ్మ,పేర్ల సౌనమ్మ,గొర్రెపాటి నాగమ్మ, దారముల వెంకన్న,బొల్లం పిచ్చమ్మ,బల్లం విజయ, గొర్రెపాటి వీరయ్య,గొర్రెపాటి రామచంద్రు,తిమ్మిడి రఘుబాబు,జిల్లా నాగమణి,తిమ్మిడి రజిత, గొర్రెపాటి ధనమ్మ,పులిపల్పుల వెంకటమ్మ,బుర్ర విజయ,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమితి సమావేశం

**నూతన మండల కమిటీ ఎన్నిక**



**తరంగాలు,నర్సంపేట ఆర్సీ,28నవంబర్:**
నర్సంపేట మండల తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి టీ ఆర్ యూ ఎస్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి అనేక ఉద్యమాలలో కష్ట నష్టాలకు ఓర్చి ఉద్యమాలు చేసిన ఉద్యమకారులు టీ ఆర్ యూ ఎస్ కమిటీ ని ఏర్పాటు చేయడంలో భాగంగా నర్సంపేట టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మచ్చిక నర్సయ్య గౌడ్ (ఉద్యమకారుల డివిజన్ బాధ్యులు),తెరాస మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల రమాదేవి,పులిగిల్ల యాదగిరి,పట్టణ అధ్యక్షులు అప్పాల సుదర్శన్, మెడిద శ్రీనివాస్ ఆధ్వర్యంలో నర్సంపేట మండల కమిటీని ఎన్నుకున్నారు. నర్సంపేట మండల కమిటీ అధ్యక్షులు జమాండ్ల చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఉద్యమకారుల హామీలను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,జార్కండ్ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉద్యమ కారులకు నెలకు 25 వేల రూపాయల పెన్షన్,250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని,కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి చాంద్ పాషా,కోతి చలం,కృష్ణ,ఎండి. జాఫర్,పెరుమాండ్ల కట్టస్వామి,జాటోత్ భీమ్లా నాయక్,తనుగుల సుధాకర్,బానోత్ లక్ష్మణ్,గాదగోని రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండగ ఉత్సవాలలో పాల్గొన్న టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



**మహబూబ్ నగర్,28నవంబర్,తరంగాలు :**
ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని మహబూబా నగర్ జిల్లా కేంద్రంలో ర్పాటు చేసిన రైతు పండుగ ఉత్సవాలలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు స్టాల్స్ ని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డిసిసిబి చైర్మన్లు,వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# పీడిత జనబాంధవుడు జ్యోతిరావు పూలే

-దళితరత్న అయిత మల్లేష్



**రాయపర్తి,28నవంబర్,(తరంగాలు ):** మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్,మహాత్మ జ్యోతిరావు పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దళిత రత్న అయిత మల్లేష్ మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని జన్మించిన తండ్రి గోవిందరావు పిష్పాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి జ్యోతిరావు పూలే పేరు వచ్చిందని, అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిల్లోద్ధరణకు కృషి చేశారన్నారు.1873 సెప్టెంబర్ 24న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల హక్కుల పొందడానికి సత్య శోదక్ సమాజ్ ఏర్పాటు చేశారని అన్నారు.పలు సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా,సంస్కరణ ఉద్యమం సామాజిక ప్రజాస్వామ్యం స్థాపించటం భారతదేశానికి ఎంతో గర్వకారణం అని గుర్తు చేశారు.మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే రచించిన మహత్తర గ్రంథం గులాంగిరి సమాజంలో ఆనాటి పరిపాలన విధానంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను రూపుమాపేందుకు జ్యోతిరావు పూలే కంకణం కట్టుకున్నారని తెలిపారు.దీనికి అప్పటి సంఘసంస్కర్త విటల్ రావు కృష్ణాజి వందేకర్ మహాత్మ బిరుదు అంకితం చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది గారే శ్రీనివాస్,మాజీ ఎంపీపీ కంజర్ల ఎల్లయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రామచందర్,దళిత నాయకులు ఇల్లందుల భగవాన్,ఎంజెఎఫ్ మండల కోశాధికారి అయిత లక్ష్మణ్,సత్తుపల్లి రాజు,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యా వ్యవస్థ

-ఫుడ్ పాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

-ఎస్ఎఫ్ఐ రఘునాథపల్లి మండల కార్యదర్శి

-పొదల లవ కుమార్




**రఘునాథపల్లి,నవంబర్28,తరంగాలు:** రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఎస్ఎఫ్ఐ రఘునాథపల్లి మండల కార్యదర్శి పొదల లవ కుమార్ ఆరోపించారు.గురువారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని మండిపడ్డారు.విద్యార్థి చనిపోయిన కూడా ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని తక్షణమే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నారాయణపేట మణుగూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సామగ్ర విచారణ జరిపించాలని ఘటనకు కారకులైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్ష వేయాలని కోరారు.రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర సరుకులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని,పెరిగిన ధరలను అమలు చేస్తే నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అన్నారు. లేనిపక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మామిడాల రమేష్,మండల నాయకులు కందుకూరు వంశీ తేజ,గొడుగు రమేష్, మాలి సాయి,ఆర్య,నిషిత,సమంత,తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించిన ఐకెపి సిసి సావిత్రి



**పాలేరు ఆర్సీ.28నవంబర్,తరంగాలు:** విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో విధులు నిర్వహించి ఎంతోమంది ప్రేమ అభిమానాలు సంపాదించిన డిఆర్డిఏ ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఉద్యోగిరాలు కొండబాల సావిత్రి పదవి విరమణ పొందారు.సావిత్రిని ఏపిఎం అలివేలు, మంగ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 21 సంవత్సరం వివిధ ప్రాంతాల్లో సెర్ప్ ఉద్యోగిని విధులు నిర్వహించి పదవి విరమణ పొందడం సంతోషదాయకమైనా తోటి ఉద్యోగురాల్లను వదులుకోవటం బాధగా ఉందని అన్నారు.జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్,డిఆర్డిఏ జిల్లా అధికారులు సూచించిన ప్రతి పనిలో ఆమె ఎంతో అంకితభావంతో పనిచేసి అందరికంటే ముందు పనిలో ముందుండేదని ఆమెతో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు.గ్రామాలలో పొదుపు సంఘాలను పకడ్బందీగా నిర్వహించి గ్రూపులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసి బ్యాంకు లింకేజీ శ్రీనిధి లోన్లు ఇప్పించి తిరిగి సకాలంలో చెల్లించే విధంగా కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా వివోఏలు ఆమెను ఘనంగా సత్కరించి ఆమెతో ఉన్న అనుబంధాన్ని పంచుకొని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం అలివేలుమంగ,సీసీలు బెల్లం అనిత,రేణుక,బండ్ల నాగేశ్వరావు, జైపాల్,దేవ సుందరం,రవి,వివోఏలు వేల్పుల సుశీల,కమ్మ కోమటి రమాదేవి,మేకల కృష్ణవేణి,గోపోజు ఉపేంద్ర, ధనలక్ష్మి,కుసుమ,కంప్యూటర్ ఆపరేటర్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వాముల పడిపూజ





**కన్నాయిగూడెం,28నవంబర్,తరంగాలు:** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంలో అయ్యప్ప స్వాములు పడిపూజ నిర్వహించారు.అయ్యప్ప స్వామి కల్వచర్ల ప్రకాష్ ఇంటి వద్ద గురువారం పడిపూజ ఏర్పాటు చేయగా మంగపేట గురుస్వామి కన్నాయిగూడెం గురుస్వామి ఆధ్వర్యంలో పూజ, భజన కార్యక్రమాలు నిర్వహించారు.పడిపూజ కార్యక్రమం ఆద్యంతం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,భక్తులు,కుటుంబ సభ్యులు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండలం ప్రకటిస్తూ జి.వో. విడుదల

-రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

-మల్లంపల్లి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క



**ములుగు,28నవంబర్, తరంగాలు:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మల్లంపల్లి మండలం ప్రకటిస్తూ జి.వో విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల సమయంలో టిపిసిసి అధ్యక్షుడి హోదాలో పాదయాత్ర సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మల్లంపల్లి ప్రజల ఆకాంక్షను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే మల్లంపల్లి రెవెన్యూ మండలంగా సంపూర్ణమైన జీవో విడుదల చెయ్యడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఓట్ల కోసం మండలం చేస్తా అని ఓట్లు అయిపోయాక మర్చిపోయిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు.కానీ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదు అని నిరూపించడానికి ఇదే నిదర్శనం అని మంత్రి సీతక్క అన్నారు.ఈ జీవో ములుగు నియోజక వర్గంలోని గ్రామాలతో నూతన రెవెన్యూ మండలంగా ఏర్పాటు చేయబోతున్నాం అని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సహకరించిన ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నూతన మల్లంపల్లి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

-పూలే స్ఫూర్తితోనే తెలంగాణలో బీసీ కుల గణన కాంగ్రెస్ ప్రభుత్వం



**వర్ధన్నపేట,28నవంబర్,తరంగాలు:** సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల పూర్వ అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్,మాస్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెపాక రవిందర్ పిలుపునిచ్చారు.గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల పూర్వ అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్,మాస్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెపాక రవిందర్ హాజరై మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని ఆయన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని కోరారు.సత్యశోధక్ సమాజ్ ద్వారా బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించిన మహానీయుడు పూలే అని,మహిళలకు, వితంతువులకు సామాజిక విప్లవాల ద్వారా స్వేచ్ఛ, సమానత్వాన్ని కల్పించిన జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ సందర్భంగా జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితోనే చేపట్టడం జరిగిందని,బహుజనులను రాజ్యాధికారం వైపు తీసుకురావడంలో పార్టీ కట్టుబడి ఉందని,పూలే ఆశయ సాధనలో పనిచేయాలని అన్నారు.విద్య ద్వారానే ప్రజల అవకాశాలు కలుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి,సీనియర్ నాయకులు బిర్రు కుమారస్వామి,యూత్ నాయకులు రమేష్,ప్రశాంత్ సురేష్,శ్రీనివాస్ ,లక్ష్మి,కళ్యాణి,తదితరులు పాల్గొన్నారు.

# కుడా చైర్మన్ ఇనగాలకు కృతజ్ఞతలు తెలిపిన వడ్డెపల్లి బాధిత రైతులు

-గత 10సం.ల నిరీక్షణ ఫలించినందుకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

-గ్రీన్ జోన్ లో ఉన్న భూములను రెసిడెన్షియల్ జోన్ గా మార్చినందుకు హర్షాన్ని వ్యక్తం చేసిన రైతులు



**హనుమకొండ,28నవంబర్,తరంగాలు:** 60వ డివిజన్ వడ్డేపల్లి రైతులకు చెందిన గ్రీన్ జోన్ లో ఉన్న 100 ఎకరాల భూమిని రెసిడెన్షియల్ జోన్ గా చేయాలని 3 నెలల క్రితం వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని కలిసి విన్నవించుకున్నారు.వారి సమస్యను పరిష్కరించి రెసిడెన్షియల్ జోన్ గా మార్చిన సందర్భంగా రైతులందరూ గురువారం కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సిఎం రేవంత్ రెడ్డి,పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎంపి కడియం కావ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి సమస్యలున్న మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నాగరాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మా భూములు గ్రీన్ జోన్ లో ఉండటం వల్ల నానా ఇబ్బందులకు గురయ్యామని,స్వగ్రామమైన గత మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు పలుసార్లు విన్నవించుకున్న ఏనాడూ పట్టించుకోలేదని,మా సమస్యను అతి తక్కువ కాలంలోనే వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రత్యేక చొరవతో పరిష్కరించి రెసిడెన్షియల్ జోన్ గా మార్చినందుకు గాను అందరం కలిసి కృతజ్ఞతలు తెలుపుటకు వచ్చామని అన్నారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్,కటకం కిషన్,అశోక్, నుయా యాదగిరి,రవీందర్ రెడ్డి,సదాశివ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు





**-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**తరంగాలు:వర్ధన్నపేట**

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని,విద్యార్థి దశనుంచి గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానం సముపార్జించుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ప్రమాణస్వీకారం మహెూత్సవానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిధులు గా హాజరై ప్రమాణ స్వీకారం చేపించారు.తొలుత జ్ఞాన సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మన్ అజీజ్ ఖాన్,ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు లను గజమాలతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలను దేవాలయాలుగానే భావిస్తామని అన్నారు. విద్యార్థులకు మేధాశక్తి పెంపొందించడంలో కృషి చేసిన మహ్మద్ రియాజ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గా అవకాశం కల్పించడం



అభినందనీయమని అన్నారు. హనుమకొండ జిల్లా గ్రంథాలయానికి వన్నె తెచ్చే విధంగా గతంలో పనిచేసి రెండవసారి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అజీజ్ ఖాన్ కు ప్రత్యేక ఆశీస్సులు అభినందనలు తెలిపారు.విద్యా విధానం,పోటీ పరీక్షల నిమిత్తం చదువుకోవడానికి డబ్బులు లేకున్నా సమయంలో గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదువుకున్నాము,కానీ నేడు స్మార్ట్ ఫోన్స్ వచ్చేసరికి అరచేతుల్లో ప్రపంచాన్ని ఛేదించగలుగుతున్నందువల్ల గ్రంథాలయం మీద చాలా మక్కువ అనేది పోయిందన్నారు. గ్రంథాలయాలు భారతదేశపు రూపురేఖలు మార్చాయని, ఉద్యమాలలో ఎక్కువ శాతం ఐక్యతగా ఉండాలని ఆ జ్ఞానాన్ని అందరికీ పంచాలని గొప్ప విద్యవేత్తలకు గ్రంథాలయాలే వారధిగా పనిచేసాయని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధిష్టానం ముందు అజీజ్ ఖాన్ పేరును ప్రతిపాదించగా ముక్తకంఠంతో అందరూ అతనికి సహకరించడం జరిగిందన్నారు. అందరితో కలుపుగోలుగా సౌమ్యడిగా ఉంటూ ఒక స్ఫూర్తితో ముందుకు వెళ్తున్న అజీజ్ ఖాన్ కు తన ఆశీస్సులు ఉంటాయన్నారు. గ్రంథాలయాలు అందరికీ ఉపయోగపడేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అని, మేధావులు, విద్యార్థులు గ్రంథాలయాలలో పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే వారికి అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ఏ పుస్తకం కావాలన్నా అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మహమ్మద్ రియాజ్,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తిదాత జ్యోతిరావు పూలే

**-దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు పూలేబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్**




**హనుమకొండ,28నవంబర్,తరంగాలు:**

జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం హన్మకొండ ఎస్డిఎల్సి సెంటర్ లోని సావిత్రి బాయి జ్యోతిరావు పూలే విగ్రహాల వద్ద బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ హాజరై జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని,స్త్రీలకు చదువు ఎంతో అవసరమని వారికి పాఠశాలలు రూపొందించి,వారికి ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి,సాధికార కల్పన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు.దేశంలో కులవిక్షకు వ్యతిరేకంగా పోరాడుతు,దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందడానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసిన గొప్పవ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు.బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు జ్యోతిరావు పూలేను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో బహుజనులకు రాజ్యాధికారం వచ్చే విదంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్,బచ్చు ఆనందం,బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్,కాకతీయ యూనివర్సిటీ ఈసీ నెంబర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్,బీసీ విద్యార్థి సంఘం కేయు ఇంచార్జ్ ఆరగంటి నాగరాజు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాసగాని అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి పెరుమండ్ల అనిల్,మధు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారులకు పట్టుబడిన పంచాయతీ రాజ్

**-వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏసీబీ రైడ్స్**



**వరంగల్,28నవంబర్,తరంగాలు:**

ఏసీబీ అధికారులకు పంచాయతీ రాజ్ ఏఈ కార్తీక్ పట్టుబడ్డారు.గురువారం 5 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏఈ కార్తీక్ ఏసీబీకి పట్టుబడ్డారు. కాంట్రాక్ బిల్లుల ఫైల్ క్లియరెన్స్ కోసం వర్ధన్నపేట మండలంలోని కడారి గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సతీష్ ను ఏఈ కార్తీక్ డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబిని ఆశ్రయించాడు. హనుమకొండ హరిత కాకతీయ హెూటల్ లో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఏఈ కార్తీక్ ను పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ అధికారులు జిల్లా పరిషత్ కార్యాలయంలో విచారణ జరిపారు.

## శ్రీదివ్య మణికంఠ అన్నదాన సేవా సమితి ట్రస్ట్ కు ఎంపీ వద్దిరాజు లక్ష రూపాయలు అందజేత





**ఖమ్మం,28నవంబర్, తరంగాలు:**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం ముస్తాఫా నగర్ పెట్రోల్ బంక్ సమీపాన శ్రీదివ్య మణికంఠ అన్నదాన సేవా సమితి ట్రస్ట్ సందర్శించి అయ్యప్ప స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు తోట వీరభద్రం, వేముల శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి గురువారం మధ్యాహ్నం ట్రస్ట్ సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర కొబ్బరికాయలు కొట్టి దీపం వెలిగించారు,ట్రస్ట్ కు లక్ష రూపాయలు అందజేసి స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు.ట్రస్ట్ ఛైర్మన్ చిర్రా రవి,ప్రముఖులు మువ్వల కృష్ణమూర్తి,చందా రాంబాబు,నిదిగొండ శేఖర్, కూరపాటి రవితేజ,మాచర్ల నరేష్,గుమ్మడెల్లి హరీష్ స్వాములు ఎంపీ వద్దిరాజు,తోట వీరభద్రంలను కండువాలతో సత్కరించి ప్రసాదం అందజేశారు.

## ప్రజాపాలన విజయోత్సవాలలో పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి




**వరంగల్,28నవంబర్,తరంగాలు:**

ప్రజా పాలన విజయోత్సవాలలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని కాకతీయ మెడికల్ కాలేజి ఎన్ ఆర్ ఐ మిలినియం ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిధులుగా వరంగల్ కలెక్టర్ సత్య శారద, డిపిఆర్ఓ ఆయుబ్ అలీతో కలిసి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసారు.

## టెస్కాబ్ చైర్మన్ మార్నేని జన్మదినం సందర్బంగా అన్నదానం



**వరంగల్,28నవంబర్,తరంగాలు:**

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు జన్మదినం సందర్భంగా ఆడెపు రజినీకాంత్, ఆడెపు దయాకర్ ల సహకారంతో గురుదక్షిణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ దాతల సహాయంతో ప్రతీ రోజు100 నుండి 200,300 ల మంది వరకు నిత్యాన్నదానం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రోడ్డు పక్కన ఉండే అనాధలు వృద్ధులు,వికలాంగులు, మతిస్థిమితం లేనివారు,ఒక్కపూట భోజనం కోసం ఎదురు చూసేవారు,రోజువారీ కూలీలు, ప్రయాణికులు,బాటసారులు అనేకమందికి భోజనం పెడుతున్నామని తెలిపారు.ఈ సేవలో రోజురోజుకి భోజనం ఎక్కువ మొత్తంలో అవసరం అవుతుంది, కావున దాతలు వారి వారి కుటుంబంలో జరిగే కార్యక్రమం ఏదైనా కనీసం 10మంది నుండి 100 మందికి భోజనం పెట్టుటకు తోచిన సహాయం చేయాలని,తగినంత మందికి భోజనం పెట్టుటకు లేదా వస్తు రూపేనా లేదా ఆర్థికంగా సహాయం అందించి ఈ నిత్యాన్నదానం కొనసాగేందుకు సహకరించాలని కోరారు.నిర్వాహకులు ధనలక్ష్మి శ్రీనివాస్ 7382873955, 9391343822 ఫోన్ నంబర్ లలో సంప్రదించాలన్నారు.